నమస్తే తెలంగాణ
హైదరాబాద్, బుధవారం, 27 నవంబర్ 2024
WEDNESDAY, NOVEMBER 27, 2024

డ్రైవర్ ప్రమాద బీమా చెక్కును బాధితురాలికి అందిస్తున్న మాజీ ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యేలు కిశోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ : మాజీ ఎమ్మెల్యే కిశోర్

తుంగతుర్తి, నవంబర్ 26 : కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సుంచు కావేరి భర్త నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.5లక్ష ల చెక్కును మంగళవారం కుటుంబ సభ్యులకు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ ఇన్‌చార్జి గొడిచర్ల సత్యనారాయణగౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, సోమేశ్, రాములు, సాయిలు పాల్గొన్నారు.

కేసులు పెండింగ్ లేకుండా పని చేయాలి : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, నవంబర్ 26 : కేసులు, ఫిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేస్తూ ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన నెలవారీ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేర నివారణ కోసం కార్డన్ సర్చ్, పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సూచించారు. అనంతరం మహిళా భద్రత, రక్షణకు సంబంధించి షీటీమ్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓయూ మహిళా కబడ్డీ జట్టు కెప్టెన్‌గా శృతి

తమ్మిశెట్టి శృతి

నేరేడుచర్ల, నవంబర్ 26 : ఉస్మానియా యూనివర్సిటీ మహిళా కబడ్డీ జట్టు కెప్టెన్‌గా మండల పరిధిలోని రాజీవ్‌నగర్‌కు చెందిన తమ్మి శెట్టి శృతి ఎంపికైంది. ఈమె స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు చదివింది. ప్రస్తుతం ఓయూ విద్యానగర్ ఆంధ్రా మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యనభ్యసిస్తుంది. తమిళనాడు రాష్ట్రంలోని కరికిడి ఆలగప్ప యూనివర్సిటీలో ఈనెల 29 నుంచి డిసెంబర్ 2 వరకు నిర్వహించే సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఓయూ జట్టుకు కెప్టెన్‌గా శృతి వ్యవహరించనుంది. జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధు, పీఈటీ రవి ఆమె ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్త వహించాలి

- ఎస్‌బీఐ డీజీఎం వినోద్‌కుమార్ సింహ

అవగాహన కల్పిస్తున్న ఎస్‌బీఐ డీజీఎం వినోద్‌కుమార్

సూర్యాపేటటౌన్, నవంబర్ 26 : ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్త వహించాలని ఎస్‌బీఐ బ్యాంక్ నల్లగొండ జిల్లా ఏఓ, డీజీఎం వినోద్‌కుమార్ సింహ అన్నారు. స్థానిక కిరాణ ఫ్యాన్సీ మార్చంట్ అసోసియేషన్ భవన్‌లో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం బ్యాంకు ఖాతాదారుల అనుమానాలు, సమస్యలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వై.ఉపేంద్రభాస్కర్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేతిరెడ్డి రంగారెడ్డి, సెక్రటరి ఎస్‌కే.అబ్దుల్లా పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A. NO: 51 OF 2024

Between:
FORTUNE INTEGRATED ASSETS FINANCE LIMITED, Rep by Managing Director AND Others.
...Appellant

AND
Manuka Sridhar Reddy and another
...Respondents

To
1) Manuka Sridhar Reddy (Respondents No. 1 and 2), S/o. M.Narsi Reddy, about 45 Years, Occ: Driver, R/o. # 3-111/2, Donipamula Village, Chandoor Mandal, Nalgonda District-508 255.
Present Address: #2-93, Raviryala, Maheshwaram, Ranga Reddy District.
2) Smt. Meena Devi Jain W/o. Mahender Jain, Aged about: 50 years, Prop: M/s. Chandana Associates, & a Revenue Sharing Partner
M/s. Fortune Integrated Assets Finance Limited, Office at # 4-1-1235, Ground Floor, G-1, Rehman Plaza, Boggulakunta, Hyderabad.

Please take notice that, the above appeal filed against you under SECTION 41 OF THE CONSUMER PROTECTION ACT-2019 and the said case is posted to 17-12-2024 for your appearance. Hence, you shall appear before the above said Court on 17-12-2024 at 10-30 AM either in person or through your counsel, otherwise the matter will be decided as per law.

// BY ORDER OF THE COURT //
V.SANTOSH, A.PARSHURAM, S.SHIVA KUMAR, Advocates
Ph: 8885600483
Off: Flat No. 408, 6th Floor, M/s Shobha Pavani Apartment, "A" Block, Door No. 1-9-1114 to 1117, Opp. Andhra Mahila Sabha Hospital, Vidhya Nagar, Hyderabad-500 044.

వేణుగోపాలస్వామి ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

సూర్యాపేటటౌన్, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గత మూడ్రోజుల నుంచి జరుగుతున్న స్వామి వారి పవిత్రోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు స్వామి వారికి ఆరాధన, సేవాకాలం, బాల భోగం, యాగశాల మంటప ఆరాధన, హోమం, మహాపూర్ణాహుతిచ శతఘటాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ఉప్పల గోపాలకృష్ణయ్య విజయలక్ష్మి దంపతులు, కందిమళ్ల శంకర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పీఎన్ఎం శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి : సీపీఐ

సూర్యాపేటటౌన్, నవంబర్ 26 : డిసెంబర్ 2,3, 4 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించే ప్రజానాట్య మండలి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక ధర్మభిక్షం భవన్‌లో మంగళవారం పీఎన్ఎం శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.

సూర్యాపేట : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో నిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న హుజూర్‌నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.భవ్య

రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అంబేద్కర్‌కు నివాళి

సూర్యాపేట, నవంబర్ 26 : ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను చదివిన తరువాత మన దేశాన్ని నడిపించడానికి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, దీన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం తరువాత లిఖిత పూర్వక రాజ్యాంగం ఉండాలని తీర్మానం చేసి దీనికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబుతో, అధికారులు పాల్గొన్నారు.

- హుజూర్‌నగర్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజ్యంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సమావేశంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, ఏజీపీ నటేట సత్యనారాయణ, న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాలకృష్ణ మూర్తి, యాదగిరి, నరసింహారావు, నగేశ్ రాథోడ్, రమణారెడ్డి, దీపిక, ప్రదీప్తి, లతీఫ్, సంధ్య ఉన్నారు.
- కోదాడ రూరల్ : మండల పరిధిలోని దోరకుంట ఉన్నత పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ రాంచదర్‌రావు, తాసీల్దార్ వాజిద్‌అలీ, ఎంపీఓ పాండురంగన్నయాదవ్, హెచ్ఎం లింగారెడ్డి పాల్గొన్నారు. పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ఎంఏ సలీంషరీఫ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణ ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.
- నేరేడుచర్ల : పట్టణంలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ, మానవహారం చేశారు. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, హెచ్ఎం బట్టు మధు ఉన్నారు.
- మేళ్లచెర్వు : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఐడీఎల్ హైస్కూల్లో వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- గరిడేపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్యామ్‌సుందర్ అధ్యక్షతన పంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు. అనంతరం రూఫ్ వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్‌కు శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఓటర్ జాబితా నవీకరణపై అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, తాసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ ఆర్.సరోజ, ఏపీఓ ఆర్.సురేశ్, షేక్ చాంద్‌మియా పాల్గొన్నారు.
- చింతలపాలెం : మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్‌లో ఎంఈఓ శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరి చేత రాజ్యాంగాన్ని చదివించి, దాని గొప్పతనాన్ని వివరించారు. ఉపాధ్యాయులు నారాయణ రావు, శ్రీనివాస్, సురేశ్, పద్మావతి, షాహిన్ బేగం జ్యోతి ఉన్నారు.
- హుజూర్‌నగర్ : పట్టణంలోని మైనార్టీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం, హ్యూమన్ చైన్ ప్రోగ్రామ్‌లను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రేహానాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- కోదాడటౌన్ : పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ సమావేశంలో కాలేజీ (ఏ) ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు హాజరై రాజ్యంగ గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో జి. సైదులు, డాక్టర్ నిర్మలకుమారి, ఎన్. సైదమ్మ, ఎండీ రఫీ పాల్గొన్నారు. అదే విధంగా పట్టణ కోర్టులో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. భవ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, గట్ల నరసింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, హనుమంతరాజు, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు. అంతే కాకుండా పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు పైడిమర్రి సత్తిబాబు, పట్టణాధ్యక్షుడు షేక్ నయీమ్ స్థానిక నాయకులతో కలిసి కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంగిశెట్టి గోపాల్, కర్ర సుందర్‌బాబు, ఎండీ ఇమ్రాన్‌ఖాన్, కాసాని మల్లయ్యగౌడ్, చీమ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.
- నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ విజయనాయక్ నివాళులర్పించారు.
- చిలుకూరు : మండలంలోని నారాయణపురం, చిలుకూరు, రామాపురం జడ్పీహెచ్ఎస్‌లలో జీహెచ్ఎంలు గుజ్జుల నరసింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎస్‌జీ శివకుమారి అంబేద్కర్ చిత్రపటాలకు వేర్వేరుగా నివాళులర్పించారు.
- పెన్‌పహాడ్ : మండలంలోని గుడెపుకుంట తండాలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, ఎపీఓ రవి, దాసరి శ్రీనివాస్, కత్తి ఉపేందర్ పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బందితో తాసీల్దార్ ధరావత్ లాలూనాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఆర్ఐ రంజిత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.
- సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ నివాళులర్పించారు. కొండగడుపుల సూరయ్య, పుట్టల శ్రవణ్‌కుమార్, పిడమర్తి మధు, కోడి మహేశ్ పాల్గొన్నారు.
- తిరుమలగిరి : మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేల్ నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, నాయకులు పాల్గొన్నారు.
- తుంగతుర్తి : మాదిగ జేఏసీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి చింతకుంట్ల చింతయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల పరిధిలోని సూర్యానాయక్ తండా పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి పోలెపాక చైతన్య రాజ్యాంగ ప్రవేశిక పఠనం చేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్మికులను సన్మానించారు.
- అర్వపల్లి : అర్వపల్లి జీపీ కార్యాలయంలో రాజ్యాంగ పీఠికను చదివి తాసీల్దార్ జక్కుర్తి శ్రీనివాసులు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ జలేంధర్‌రావు, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ నగేశ్, ఎంపీఓ గోపి పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు



కోదాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు : కలెక్టర్

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పవార్

నూతనకల్, నవంబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కొనుగోలు, లోడింగ్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, ఏపీఎం రమణాకర్, పంచాయతీ కార్యదర్శులు రవిశర్మ, సిబ్బంది ఉన్నారు.

దుమ్ము లేపుతున్న రోడ్డు!

చౌటపల్లి వద్ద రహదారిపై సిమెంట్ లారీ వెళ్లడంతో లేచిన దుమ్ము

మఠంపల్లి, నవంబర్ 26 : మండలంలోని చౌటపల్లి – మఠంపల్లికి మధ్య రహదారి మొత్తం గుంతలు పడడంతో ఇటీవల మట్టి, కంకరతో గుంతలను పూడ్చారు. ఈ రోడ్డుపై భారీ వాహనాలు, లారీలు వెళ్లినప్పుడు పూడ్చిన మట్టి నుంచి దుమ్ము లేచి రోడ్డును పూర్తిగా కప్పేస్తుంది. దీంతో వెనక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా దుమ్ము మొత్తం ఇండ్లు, దుకాణాల్లోకి చేరుతోందని, అధికారులు స్పందించి రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణకు ఎవరు అడ్డొచ్చినా సహించం: రాజు మాదిగ

మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ

సూర్యాపేట టౌన్, నవంబర్ 26 : సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను ఎవరు అడ్డుకున్నా సహించేది లేదని టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ అన్నారు. పట్టణంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ధర్మం గెలిచిన టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి డబ్బు, హోదా, మీడియాతో మాలలను ఊసిగొల్పుతూ ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని, ఎవరు అడ్డు పడినా వర్గీకరణ ఆగదన్నారు. అంతకు ముందు ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి టీఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను జరిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సిరసనోళ్ల బాలరాజు, గుండా రమేశ్, బాషపంగు సత్యం, పాలడుగు జానయ్య, కత్తి ఉపేందర్, గండి బాలరాజు ఉన్నారు.

కీతవారిగూడెం చేరిన ఉద్యమకారుల పాదయాత్ర

గరిడేపల్లి, నవంబర్ 26 : మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధనకై సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి భద్రాచలం వరకు చేస్తున్న పాదయాత్ర మంగళవారం మండలంలోని కీతవారిగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా వారికి మండల ఉద్యమకారులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేకపోతుల నర్సయ్య, జుట్టుకొండ వెంకటమ్మ, పిడమర్తి అంజి, గుండు వీర బాబు, అమరగాని లక్ష్మణ్, పాలెల్లి శేఖర్, మధు, గుండు రమేశ్ తదితరులున్నారు.

గురుకుల విద్యార్థి శైలేజ మృతి బాధాకరం : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నవీన్

నేరేడుచర్ల, నవంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వాంకిడి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తని తీవ్ర అస్వస్థతకు గురై 25 రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థి శైలేజ మృతి బాధాకరమని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గురుకుల పాఠశాలలు పదిలంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలను పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు. సమావేశంలో మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, నాయకులు జిలకర రామస్వామి, పెరుమాళ్ల సతీశ్, షేక్. హుస్సేన్ ఉన్నారు.

మైనార్టీ గురుకులాల్లో వసతులు కల్పించాలని వినతి

విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేశ్‌కు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఖలీల్ అహ్మద్

నడిగూడెం, నవంబర్ 26 : మైనార్టీ గురుకులాల్లో వసతులు కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఖలీల్ అహ్మద్ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారుకొండ వెంకటేశ్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ మైనార్టీ కళాశాలలు, పాఠశాలల్లో వసతుల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఉర్దూ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా చూడాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్కేఎం నాయకులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 26 : కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలో మోటర్ సైకిళ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీను, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ర్యాలీలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజా నసీరొద్దీన్ బాబా ఉర్సు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న దర్గా నిర్వాహకులు

అర్వపల్లి, నవంబర్ 26 ష్ర ఈనెల 29,30 తేదీల్లో అర్వపల్లి సమీపంలోని హజ్రత్ ఖాజా నసీరొద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంగళవారం మండల కేంద్రంలో దర్గా నిర్వాహకుడు మహమ్మద్ అబ్దుల్ హుస్సేన్ ఆవిష్కరించారు. 29 రోజు సాయంత్రం నాలుగు గంటలకు పోలీస్‌స